# కుసుమ జయభేరి

తెలుగు సాహిత్య సాంస్కృతిక e - మాస పత్రిక



సంపుటి-10 | సంచిక-1 | ఆగస్టు-2025 | ఎడిటర్ - డాక్టర్ రాధా కుసుమ

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...









Ph: +91 99892 41319 | Email: kusumajayabheri@gmail.com
www.kusumajayabheri.org

# ఈ మాసపు అతిథి

## మునగా రాంమోహన్ రావు గారు




### విద్యాప్రదాత

# డాక్టర్ మునగా రామ మోహనరావు

**అందరికీ కష్టమైనది...నా కిష్టమైనదిగా భావించి పూర్తిచేయాలనుకుంటాను**

చిన్నప్పటి నుంచి చదువంటే ప్రేమ ఆపదలో ఉంటే సాయానికి చిరునామా... చేయని డిగ్రీ లేదు..చదవని చదువూ లేదు..హేలాపురి స్ట్రీట్ స్కూల్ నుంచి హార్వర్డ్ స్కూల్ వరకు వారి చదువు సాగించి మనిషిని ప్రేమించటమే..అతని కష్టానికి ఆనకట్ట వేయడమే మానవత్వపు వెలియలికట్టగా భావించే డా.మునగా రామమోహనరావు గారి జీవిత ప్రయాణం విభిన్నంగానూ, వైవిధ్యంగానూ ఉంటుంది.. ఏది కష్టమైన బాటో ఆ బాటలో పయనించడమే నాకిష్టం అనే ఈ అపురూప వ్యక్తి ప్రయాణం ఆసక్తికరం. చదువును ప్రేమించే వారు తన నాలుగు దశాబ్దాల కష్టార్జితం నుంచి మూడు కోట్ల రూపాయలు ఒక కాలేజీ భవన నిర్మాణం కోసం వెచ్చించడం విశేషం. సున్నిత మనస్కుడు, కవి, అనువాదకుడు, మంచిని ప్రేమించే మానవతావాది, ఆడపిల్లలు హాయిగా చదువుకోవాలని ఆశించిన విద్యాప్రదాత డా॥ మునగా రామ మోహనరావుతో కవి, రచయిత సి.ఎస్. రాంబాబు 'పాలపిట్ట' పాఠకుల కోసం జరిపిన ఇంటర్వ్యూ...

***ప్ర: రామ్మోహన్ రావు గారు నమస్కారం.. మీరెంతో ఇష్టపడి సికింద్రాబాద్ లోని మారేడుపల్లి లో మూడు కోట్లు ఖర్చుపెట్టి కట్టించిన ప్రభుత్వ బాలికల కళాశాల బిల్డింగ్ చూశాం. ఎంతోమంది డబ్బున్నవారున్నారు ఈ హైదరాబాద్ నగరంలో.. వారెవరూ చేయలేదు ఈ పని..ఎవరూ చేయని పనిని చేయాలని మీకెందుకు అనిపించింది?***

రా: చిన్నప్పటి నుంచి నాకు చదువు అంటే ఎంత ఇష్టమో ఎవరికైనా సహాయం చేయటం అంతే ఇష్టం. ఎంతోమందికి నాకు తోచినంతలో సహాయం చేస్తు వచ్చాను. సహాయం చేయటం అనేది part of my character.

***ప్ర: ఒక కాలేజీ బిల్డింగ్ కట్టించడానికి మీకున్న ప్రేరణ ఏమిటి? అసలు ఎందుకు అని పించింది సొంత డబ్బుతో బిల్డింగ్ కట్టించాలని?***

వేదిక మీదకు ఆహ్వానించారు.. మాట్లాడమన్నారు. నేను మాట్లాడిన మాటలు అందరికీ ఉత్తేజాన్ని కలిగించా యి. ఇటువంటి కళాశాల భవంతి కట్టాలన్నది నా చిరకాల కోరిక అని చెప్పాను.

అప్పుడు ఆ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి గారు, పెచ్చులూడిపోయి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న కళాశాల భవంతిని చూపించారు. చాలా బాధ కలిగింది. దానినానుకొని కొంచెం నయంగా ఉన్న భవంతి ఉంది. అందులో పద్నాలుగు వందలమంది పిల్లలు ఇరుక్కుని, ఇరుక్కొని చదువుకుంటున్నారు. ఆ దృశ్యం నన్ను కదిలించి వేసింది. నేను బిల్డింగ్ కట్టించి ఇవ్వాలని నిశ్చయించుకున్నాను. నా నిర్ణయాన్ని స్టాంప్ పేపర్ మీద రాసి ఇమ్మన్నారు. మారేడుపల్లిలోని ఆ బాలికల కళాశాల భవంతి నిర్మాణానికి అయ్యే ఖర్చు, రెండుకోట్ల ఎనభై లక్షలు.. అంత ఖర్చుకు స్టాంప్ పేపర్‌పై రాసి ఇచ్చాను.

మొదలు పెట్టాలి.

వాళ్ళకో అర్నెల్లు పట్టింది. అలా నేను కట్టిస్తాను అని ఇచ్చిన మాటకు కట్టుబడి కన్స్ట్రక్షన్ మొదలు పెట్టడానికి సంవత్సరం ఆరునెలలు పట్టింది.

***ప్ర: ప్లాన్ అది ఎలా గీయించుకున్నారు***

రా: మంథా రమేష్ గారని పెద్ద స్ట్రక్చరల్ ఇంజనీర్ మా గేటెడ్ కమ్యూనిటీలో ఉన్నారు. ఆయన గీసి ఇచ్చారు. నేను హార్వర్డ్ వెళ్ళినప్పుడు నచ్చిన బిల్డింగ్ మోడల్ చూపించాను. వారు నాకు ప్లాన్ గీసిచ్చారు. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆ ప్లాన్ కు అనుమతి ఇచ్చింది. గ్రౌండ్ అండ్ ఫస్ట్ ఫ్లోర్ కు ప్లాన్ గీసి అదనంగా ఇంకో రెండు ఫ్లోర్స్ కోసం ప్లాన్ గీసి ఇచ్చారు. ఈ కాలేజీ వెస్ట్ మారేడుపల్లి లో ఉంది. పెరేడ్ గ్రౌండ్స్ మెట్రో స్టేషన్ దిగగానే వినాయకుడి గుడి వస్తుంది. ఆ రోడ్డులో ఉంది




*సికింద్రాబాద్‌లోని వెస్ట్ మారేడుపల్లిలో ఈ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం కోసం డా॥ మునగా రామ మోహనరావు మూడు కోట్ల రూపాయలు వెచ్చించడం విశేషం.*

రా: ఇప్పుడు మనం కట్టించిన కొత్త బిల్డింగ్ పక్కన స్థలంలో ఒక చిన్న బిల్డింగ్ కట్టారు మా మిత్రులు ఏ.నాగేశ్వరరావు.. దాని ప్రారంభోత్సవం సందర్భంగా నన్ను ఆహ్వానించారు. ఆ బిల్డింగ్ కో ఎడ్యుకేషన్ కాలేజీ.. అది కూడా ప్రభుత్వ కళాశాలే.. అక్కడ స్థలం లేక ఇక్కడ సమావేశం పెట్టారు. వెయ్యిమంది విద్యార్థులకు భోజనాలు. చాలా రద్దీగా ఉన్న సమయం. ఇంతకీ ఆ చిన్న బిల్డింగ్ ప్రారంభించడానికి అప్పటి మంత్రి కడియం శ్రీహరి గారొచ్చారు. నేను హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్న సంగతి నాగురించి వారికి చెప్పారు. నేను ఎమ్.ఐ.టీ. విద్యార్థినని కూడా తెలిసి నన్ను

కట్టించడానికి నేను ముందుకు వచ్చినా అంత వెంటనే గవర్నమెంట్ నుంచి అనుమతి లభించలేదు. దాదాపు సంవత్సరం పట్టింది. రాజశేఖర్ గారని అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయంలో ఓఎస్‌డి గా ఉండేవారు. వారు మా గేటెడ్ కమ్యూనిటీలో ఉంటారు. విషయం వారి దృష్టికి తీసుకెళ్ళాను. మంచిపనికి ఇన్ని అడ్డంకులేమిటి సర్ అంటే ఆయన నవ్వారు.. రెండురోజుల్లో మీకు జీవో రావటానికి ప్రయత్నం చేస్తాను అన్నారు. అలాగే జీవో తీసుకొచ్చి చేతిలో ఉంచారు. తర్వాత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు ఆ బిల్డింగ్ పడగొట్టి నాకివ్వాలి. అంటే ల్యాండ్ నాకు క్లియర్ చేసి ఇస్తే బిల్డింగ్ కట్టడం నేను

కళాశాల. పదకొండు నెలలపాటు దగ్గరుండి కట్టించిన కాలేజీ. 2022 జూలైలో భూమిపూజ చేశాం. సెప్టెంబర్ 2023 నాటికి హేండోవర్ చేశాం. క్రిక్కిరిసిన గదులు, విరిగిపోయిన బెంచీలు పోయి..విశాలమైన గదులు కొత్త బల్లలతో కాలేజీ ముస్తాబై పిల్లలకు స్వాగతం పలికింది

***ప్ర: మీకు సొంతిల్లు లేకపోయినా కాలేజీకో సొంత బిల్డింగ్ కట్టిచ్చారు. ఇంట్లో ఒప్పుకున్నారా?***

రా: విల్లా కొనుక్కోవచ్చు కదా అని బంధువులు సలహా ఇచ్చారు. మాకు విల్లా లేకపోయినా సొంత ఫ్లాట్‌లో ఉంటున్నాం..దానిమీద ఇంట్లో చర్చ

ఇప్పుడే ఆ నిర్ణయానికి వచ్చాను, నేను చేయతగ్గది ఏమైనా ఉంటే దయచేసి నన్ను కూడా చిన్న భాగస్వామిని చేయండి అని అడిగారు, అప్పటికే నేను ఎవరైనా బెంచెస్ సమకూరిస్తే బాగుండు అనుకుంటున్నాను, ఎందుకంటే నా పరిధి కాలేజీ భవన నిర్మాణం వరకే కానీ నేను వదిలేస్తే, కాలేజీ క్లాస్ రూమ్స్ మరల విరిగిన, పాడైపోయిన బెంచెస్‌తో నిండిపోతాయి, ఇలా అవటం నాకు ఇష్టం లేక కొత్త బెంచెస్ ఎలా సమకూర్చాలా అని ఆలోచిస్తున్నప్పుడు ప్రసాదరావుగారి ప్రతిపాదన చాలా సముచితంగా తోచి, ఒక పెద్ద క్లాస్ రూమ్‌కి బెంచెస్ సమకూర్చగలరా అని అడిగాను, అయన వెంటనే ఎంత అవుతుంది అని కూడా అడగకుండానే ఒప్పుకొని ఒక లక్షా ఎనభై వేలు పెట్టి 35 బెంచెస్ సమకూర్చారు.

అలాగే మా గేటెడ్ కమ్యూనిటీలో వుండే నా ఇంకో మంచి మిత్రుడు ఆడిటర్ రంగనాథన్ గారు కాలేజీ పూర్తి అయ్యిన తరువాత నాతో వచ్చి కాలేజీ చూసి ఎంతో సంతోషపడిపోయారు, మెచ్చుకున్నారు. మరుసటి రోజు ఉదయం ఫోన్ చేసి మీ ఇంటికి కాఫీకి వస్తున్నాను అన్నారు. సాధారణంగా నేను కాఫీ బాగా తయారు చేస్తానని మా మిత్రులందరి అభిప్రాయం, అలాగే అనుకొని తప్పక రమ్మనమని ఆహ్వానించాను.

వారు వచ్చి కాఫీ తాగివెళ్ళేప్పుడు జేబులోనుంచి ఒక సీల్డ్ కవర్ తీసి ఇచ్చారు దీన్ని మీ కాలేజీ నిమిత్తం ఎక్కడ కావాలంటే అక్కడ వాడుకోండి, కానీ ఎవ్వరికీ చెప్పనవసరం లేదు అని చెప్పి వెళ్లిపోయారు.

తీరా చూస్తే ఆశర్యం అందులో లక్షా ఏభై వేలు వున్నాయి, ఈ అమౌంట్ తో ఒక చిన్న క్లాస్ రూమ్ బెంచెస్ ఏర్పాటు చేసాము.

తరువాత ఇంకో ముఖ్యమైన వ్యక్తి శిల్పా మాదం గారు, వీరుకూడా మా కాలేజీకి బెంచెస్ మరియు ఇంకా కొన్ని సదుపాయాలు అవసరం అని చెప్పగానే వారు వారి శ్రీవారు మా కాలేజీ కి 3.35 లక్షలు ఇచ్చారు.

వీరి అందరి పేర్లుతో ఫలకాలను తయారు చేయించి క్లాస్ రూమ్స్ లో వీరి గౌరవార్థం డిస్‌ప్లే చేసాము.

వీరితో పాటు అడగకుండానే మంథా ఫణి కుమార్ గారు, బ్రహ్మ గారు, దారా గోపాల్ గారు ఇంకొంత ద్రవ్యాన్ని బెంచెస్ నిమిత్తం ఇచ్చారు, వీరందరి సహాయంతో 7 క్లాస్ రూమ్స్ లో కొత్త బెంచెస్ ఏర్పాటు చేయటం జరిగింది మిగతా బెంచెస్ రోటరీ సంస్థవారు ఇచ్చారు.

ఇంకో విషయం.. బిల్డింగ్ అంతా అయ్యాక ఆకాశం నుండి వెలుగు కిరణాలు మా బిల్డింగ్ పైన పడ్డాయి..అది ఒక ఫొటోలో స్పష్టంగా అగుపడింది.



*ఒక సమావేశంలో లోకకవి అందెశ్రీతో...*

మా పిల్లలందరికీ అందిన ఆశీర్వచనంగా భావిస్తాను. ఈమధ్యనే మెరిటోరియస్ పిల్లలకు జెపి మోర్గాన్ కంపెనీ నుంచి ల్యాప్ టాప్ లిప్పించాం. రోటరీ క్లబ్ ద్వారా కోఆర్డినేట్ చేశాం.

**పా: వివరిగా చెప్పండి.. ఎప్పటికప్పుడు రిఫ్రెష్ చేసుకుంటూ మీ ప్రయాణం సాగిస్తూ వస్తున్నారు మీరు.. ఇక్కడినుండి ఎలా ఉండ బోతోంది మీ జర్నీ అంటే ఏం చెబుతారు?**

రా: సహాయం చేయలేనప్పుడల్లా మనసంతా వ్యాకులత చెందుతుంది.. సహాయం చేయలేక పోయానే అని.. నిన్ననే ఒక అమ్మాయికి ఇంజనీరింగ్ సీటు వచ్చింది కానీ, తగినంత డబ్బు లేదని తెలిసి ముప్పై ఐదువేల రూపాయలు మా



*తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రతిభా పురస్కారం అందుకున్న మహ్మ వేణుగోపాలరావుతో...*

ఫౌండేషన్ ద్వారా ఇప్పించాం. ఆ అమ్మాయి తండ్రి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు.. అలాగే కాలేజీ వాళ్ళు పిల్లలకు ఎంసెట్ కోచింగ్ అడిగారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) కింద వద్దెనిమిది లక్షలు ఏర్పాటు చేసి ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం

**పా: మీరు కొన్ని బొమ్మలు గీశారు.. ఇది ఎలా సాధ్యం..**

రా: నాకు తంజావూరు ఆర్ట్ అంటే ఇష్టమండీ.. మద్రాసు లో మేం టీ.నగర్ లో ఉన్నప్పుడు చాలా మంది ఆర్టిస్టుల్ని చూశాను. మా ఆవిడ ఒకసారి ఈ తంజావూరు ఆర్ట్ వర్క్ షాప్‌కు వెళ్ళింది. తనను అడిగి దాని గురించి తెలుసుకుని సొంతంగా ప్రాక్టీస్ చేయడం మొదలుపెట్టాను. వెంకటేశ్వరస్వామి, రాములవారి పట్టాభిషేకం వంటి అద్భుతమైన చిత్రాలు రూపొందించాను.

ఇక్కడి నుండి ఎలా వెళతారు అన్నారు. నాకు చాలా పెద్ద దెబ్బలు తగిలాయి. మద్రాసులో ఉన్న పెద్ద భవంతి అమ్మేసి ఆ డబ్బు ఒక మిత్రుడు దగ్గర ఉంచితే ఆ డబ్బు తిరిగి రాలేదు. వస్తే మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తాను.. ఈ లోపల చిన్న చిన్న సహాయాలు నా శక్తిమేరకు చేస్తాను..


**పా: మీ *USP((Unique Selling Proposition)* మీ ధైర్యం..ఆ ధైర్యమే మీకు శ్రీరామ రక్ష..**

రా: నేను మేనేజ్మెంట్ ప్రసంగాలు ఇంకా చేస్తున్నాను. ఇరవైఏళ్ళుగా హెూమియో విధానంలో మందు లిస్తున్నాను .. కరోనా సమయంలో మూడు వేల మందికి కొరోనా రాకుండా ముందస్తు మందు ఇచ్చాను. అదృష్టవశాత్తు ఎవరికి రాలేదు.. దానికి నేను క్రెడిట్ తీసుకుంటున్నాను అనుకోకండి... ఇచ్చాను అంటున్నాను అంతే (నవ్వు).. ఎప్పుడూ ఏదో మంచి చేయాలన్న ఆలోచనే మనసంతా నిండి ఉంటుంది.. ప్రతిచోటా ఆ దైవం నన్ను ఆదుకుంటూ ఉంటాడు.అది అనుభవం అవుతూనే ఉంటుంది..

పా: కష్టమైనది ఎంచుకుంటాననే మీ ఆత్మ విశ్వాసానికి తోడు ఆ దైవ కృప నిత్యం ఉండటం మీ సానుకూల దృక్పథాన్ని మరింత ప్రకాశవంతం చేస్తోందని భావిస్తూ

ఎన్నో విషయాలు పాలపిట్ట తో పంచుకున్నారు.. మీకు అభినందనలు.. అలాగే కృతజ్ఞతలు రామమోహనరావు గారూ.. నమస్కారం...

**- సి.యస్.రాంబాబు**
***8374818961***
**- మునగా రామమోహనరావు**
***9840091400***



జరిగింది. అలాగే షేర్లలో పెట్టుబడి పెట్టండి అని చెప్పారు. ఒకమిత్రుడిని నమ్మి మోసపోయాను. ఇవన్నీ మనకు పాఠాలంటాను. భగవంతుడు ఒక దారి మూసేస్తే ఇంకో నాలుగు దారులు తెరుస్తాడంటారు. నావిషయంలో అదే జరిగింది

ఆ కాలేజ్ లో అప్పట్లో వేయిమంది పిల్లలు చదువుకుంటున్నారు. అందరూ చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే వారి పిల్లలు. వారు చదువుకుని జీవితంలో స్థిరపడితే చాలు. అదే నేను పొందగలిగే ఆస్తి అని నేను భావించి నా సొంతింటి కల నెరవేర్చుకోవటానికి కానీ, ఆదాయం పొందేందుకు కానీ నా సేవింగ్స్‌ని వాడుకోలేదు. నా ప్రతిపాదనకు ఇంట్లో వారందరూ ఆనందంగా అంగీకరించారు.



*మునగా రామమోహనరావు పరిణామ దశలు*
*పద్దెనిమిదేళ్ళ వయసులో..*
*చదువయిపోయి ఉద్యోగం చేస్తున్న వేళ...*
*ప్రస్తుతం దానశీలతను చాటుకుంటూ...*

అప్పటికి పిల్లలందరికీ ఇవ్వాల్సింది ఇచ్చేశాను. దీనికి ప్రధానంగా నేను కృతజ్ఞతలు చెప్పుకోవాల్సింది నా శ్రీమతి లక్ష్మి కి. పేదపిల్లల కోసం మనం ఆ మాత్రం త్యాగం చేయాలని తనకూడా భావించింది. ఎందుకంటే అప్పట్లో Rural Electrification Corporation షేర్లు కొనమని చాలా మంది నా well wishers సలహాలు ఇచ్చారు. 2022 లో కొనుంటే వాటి విలువ ఇవాళ పద్దెనిమిది కోట్లు ఉండేది. కానీ పిల్లల మొహాల్లో తృప్తి ముందు అదెంత అనిపించింది.

సాధించే దాకా వదిలిపెట్టకపోవటం నా తత్త్వం. కష్టమైన పనేమిటి అని అడిగి, ఆ పనిని ఎంచుకోవటం నాకలవాటు.

అందుకే అలా సొంతిల్లు లేకపోయినా సొంతింటి కంటే జాగ్రత్తగా కాలేజీ కట్టాను.



*ప్ర: ఇప్పుడు మీ బాల్యంలోకి వెళదాం.. దిగువ మధ్యతరగతి కుటుంబం మీదని మాటల్లో చెప్పారు. మీ నాన్నగారు చిన్న వ్యాపారస్తులు అని చెప్పారు మీరు.*

రా: మా నాన్నగారి పేరు మునగా వెంకట సుబ్బయ్యగారు..మా అమ్మ గారి పేరు మునగా సుబ్బరత్నమ్మ .. నాన్నగారిది ఏలూరులో చిన్న వ్యాపారం. దాంతోటి ఆయన మమ్మల్ని పెంచడానికి చాలా కష్టపడ్డారు. మేం నలుగురం. అక్కా, నేను, తమ్ముడు, చెల్లి. చదువు వరకు ఇబ్బంది లేకుండా సాగింది. ఏలూరులో కోటదిబ్బ మునిసిపల్ హైయ్యర్ సెకండరీ స్కూల్లో చదువుకున్నాను. స్కూల్ తర్వాత సి.ఆర్.రెడ్డి కాలేజీలో చదువుకున్నాను. మా నాన్నగారికి నేను ఆయనకు వ్యాపారంలో సహాయం చేయాలనుండేది.ఆ విషయం బయటకు చెప్పేవారు కాదు. నేను అన్నింటిలో ఫస్ట్ వస్తూ ఉండేవాడిని. స్పోర్ట్స్, డిబేట్ ఇలా అన్నింటిలోనూ. మాది 12th క్లాస్ మల్టీ పర్పస్. అంటే ఇంజనీరింగ్ లో నైనా చేరవచ్చు. ఎమ్.బి.బి.ఎస్‌లో నైనా చేరొచ్చు. సుబ్రమణ్యంగారని ఆ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉండేవారు.. నా మార్కులు చూసి ఎమ్.బి.బి.ఎస్.లో కానీ ఇంజనీరింగ్‌లో కానీ చేరమన్నారు. అసలు విషయం ఏమిటంటే అప్పటికే నాకు ఎమ్.బి.బి.ఎస్.లోనూ, ఇంజనీరింగ్ లోనూ సీటూ రెండింటిలో వచ్చింది.. ఫీజు ఎక్కువ..వేరే ఊరిలో ఉండి చదవాలి. అది ఖర్చుతో కూడిన పని. అందుకని ఆ విషయం వారికి చెప్పలేకపోయాను.

నాకేమో ఈ సీటు కూడా పోతుందేమోనని భయం. నెలరోజులు టైమిస్తున్నా తేల్చుకోమన్నారు. వద్దండీ బి.ఎస్సీ లో ఉండిపోతా అన్నాను. ఆయన నన్ను విచిత్రంగా చూసి నీ ఖర్మ అన్నారు. నాన్నగారికి చెప్పాను. కానీ ఆయనేమీ అనలేదు. తటస్థంగా ఉన్నారు. బహుశః నేను చేయి దాటి పోతున్నానని ఆయనకనిపించిందేమో తెలియదు. ఒకసారి ఆయన తన మిత్రుడితో అన్న మాటొకటి నా చెవిన పడింది. మగపిల్లాడికి మీసమొచ్చాక తండ్రి

## విద్యా వినయసంపన్నులు



దానము, దయ విడదీయలేని మానవీయ గుణాలు..

భూ, గో, కనక, వస్త్ర...దానాలు తాత్కాలికం. కాలగమనంలో కరగిపోయే అశాశ్వతమైనవి. కా నీ విద్యాదానం శాశ్వతమైనది. ఒక మనిషి బ్రతుకును పరిపూర్ణంగా, పవిత్రంగా, భద్రంగా, సంస్కారవంతంగా తీర్చిదిద్దే శక్తివంతమైనది.

శ్రీరామమోహన రావుగారు విద్యా వినయసంపన్నులు.

మాకు గౌరవనీయ మిత్రమూర్తి. ఆయన చేసిన విద్యాపరిపోషణ సార్వజనీనము, విశ్వ శ్రేయోదాయకము. తరతరాలకు పెన్నిధి.
ఆగామికాలాలను పరిపుష్టం చేయగల సదాలోచనా సంవిధానం.
వీరి ఈ వితరణ ఎందరెందరికో స్ఫూర్తి ప్రదాయిని. మాకు ఆనందదాయకం.
శుభాకాంక్షలు, శుభాభివందనములతో..

*- వి.యస్.ఆర్.మూర్తి, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త*

జేబు వంక చూడకూడదు అంటున్నారాయన. నేను అక్కడే ఉన్నట్లు ఆయనకు తెలియదు.. దానర్థమేమిటంటే తండ్రి మీద ఆధారపడకూడదు అని. అది నా మనసులో ఉండి పోయింది.

బి.యస్సీలో ఒక విచిత్రం జరిగింది. నా ఫీజు నాన్నగారు కట్టేశారు. కాలేజీలో చాలా మంది ఏవో ఫారమ్స్ నింపుతున్నారు. నన్నుకూడా నింపమన న్నారు. నింపుతాను కానీ దేనికి అని అడిగాను. అప్పుడు చెప్పారు.. సోషల్ వెల్ఫేర్ స్కాలర్ షిప్ కోసమని. నేను మెరిట్ స్టూడెంట్ అవటంతో నాకు కూడా ఆ స్కాలర్షిప్ మంజూరు అయింది. నూట ముప్పై రూపాయలు ఏమో వచ్చింది. నా స్నేహితుడు చెల్లెలును డిగ్రీలో చేర్పటానికి వాళ్ళ దగ్గర చేతిలో డబ్బులు లేవు. ఆ విషయం నాకు తెలిసింది. అప్పటికే ఫీజు కట్టేశాను కదా. ఆ డబ్బు అటు ఇచ్చేశాను. ఇది జరిగింది 67-68లో.

దాంతోటి ఆ అమ్మాయి డిగ్రీలో చేరింది. పూర్తి చేసింది. బ్యాంకులో ఉద్యోగం కూడా వచ్చింది. మంచి సంబంధం కూడా వచ్చింది. ఆ తర్వాత విషయాలు నాకు తెలీవు..

***పా: రావు గారు మీ ప్రొఫెషనల్ లైఫ్ ఎల్లా మొదలయింది.***

నా ప్రొఫెషనల్ జీవితం ఏమీ వర్ణించిన విస్తరాకేమి కాదు అండీ. మా పెళ్లి 1973 లో అయ్యింది. అప్పటికి నేను రీసెర్చి చేస్తున్నా

రీసెర్చ్ స్కాలర్షిప్ 550 రూపాయలు వచ్చేది, అది ఫామిలీ మెయింటెనెన్స్‌కి బొటాబొటిగా సరిపోయేది. అప్పట్లో ఇంకా అన్నీ చవకేగదండీ.

తరువాత 1977 నుంచి రెగ్యులర్ జాబ్‌లో జాయిన్ అయ్యాను.

పిల్లలు చిన్నవాళ్లు ఆ బాధ్యత అంతా నా శ్రీమతి చూసుకొనేది.

ఇంకో విషయం మా పెళ్లి వేము చిన్న వయసులో వున్నప్పుడే జరిగింది. నా శ్రీమతి పెళ్లి అయిన తరువాత తనూ మాతో పాటే చదివి మెట్రిక్ నుంచి పీజీ వరకూ ఎంతో పట్టుదలతో చదివింది. ఎం.ఏ. (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) పాస్ అయ్యింది

ఒక పక్క సంసార బాధ్యతలు రెండో పక్క చదువు పైగా పిల్లల బాధ్యత అంతా తానే నిర్వహించేది.

ఈ క్రమం లో తను ఎన్నో ఇష్టాలను త్యాగం చేసింది. తన డెడికేషన్‌కి మేమందరమూ రుణపడి ఉంటాము.

ఉద్యోగాలు అయితే వాటంతట అవే వచ్చినా కూడా targets meet అవటానికి అనేక అవరోధాలు ఉండేవి, పైగా నేను ఏ వుద్యోగం చేసినా యజమాని క్షేమం సంస్థ ఉన్నతికి para-mount importence ఇచ్చేవాడిని.

చాలా ఏళ్ళు ఉదయం నేను 7 గంటలకె వర్క్ కి వెళ్ళవలసి వచ్చేది. అప్పటికే తను నాకు కారియర్ రెడీ చేసి ఇచ్చేది, వద్దన్నా వినేది కాదు బయటి భోజనం ఆరోగ్యానికి మంచిది కాదు అనేది తన వాదన. నా పనివత్తిడిలో నేను పిల్లల చదువు పట్టించుకోలేక పోయాను.

ఈ రోజున మా ముగ్గురబ్బాయిలు ఇల్లా వున్నారంటే అదిఅంతా నా శ్రీమతి చలవే. మేము అందరమూ ఆదివారాలు మాత్రమే కలిసి తినే వాళ్ళం.

పిల్లల చదువులు ముగిసి ఉద్యోగాలు వచ్చి పెళ్లిళ్ల అయ్యాక కొంత స్థిమితం ఏర్పడింది అప్పటివరకూ తను పాపం ఇంట్లో పరుగులే పరుగులు, ముగ్గురు మొగపిల్లలు మరీ అంత సామ్యులేమీ కాదు (నవ్వు.)

ఈ రోజు వేమందరము ఇల్లా ఉండ గలుగుతున్నాము అంటే నా భార్య లక్ష్మి కంప్లీట్ డెడికేషన్, బాధ్యత, సపోర్ట్ వల్లే సాధ్యం అయ్యింది

***పా: మళ్ళీ మీ దాన గుణం గురించి మాట్లాడుకుందాం.***

రా: అది మా తాతగారి నుంచి వచ్చిందను కుంటాను. నాకు మరీ చిన్నప్పుడు పాకెట్ మనీ ఇచ్చేవారు. దాన్నికూడా ఎవరికైనా అవసరం ఉన్న వారికి ఇచ్చేస్తుండేవాడిని. సి.ఆర్.రెడ్డి కాలేజీలో చదువుతున్నప్పుడు నేను కాలేజీ టాపర్‌ని. పైగా హాకీ టీం కెప్టెన్‌గా ఉండేవాడిని. ఇటు చదువు లోనూ, అటు క్రీడల్లోను టాప్‌లో ఉండటం అరుదని అందరూ చెప్పుకుంటుండేవారు. డిగ్రీ పూర్తయాక.. ఇప్పటి నాగార్జున యూనివర్సిటీ అప్పుడు పి.జి. సెంటర్ గా ఉండేది.అందులో ఎమ్మెస్సి ఫిజిక్స్ లో చేరాను. సాలిడ్ స్టేట్ ఫిజిక్స్ స్పెషలైజేషన్..మా నాన్నగారికి కొంచెం కోపం.

నన్ను పంపించటం ఆయనకు ఇష్టం లేదు.. అందుకని మా అమ్మ ద్వారా చెప్పించి ఒప్పించాం .. అప్పటికింకా అక్కడ హాస్టల్ ఏర్పడలేదు. బయట రూంలో ఉంటూ ఆనంద భవన్ అనే హోటల్‌లో

## ఏది కష్టమో అది చేయటమే నాకిష్టం

***పా: మిమ్మల్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. స్పెక్ట్రోస్కోపీలో పరిశోధన చేసి మళ్ళీ కార్పొరేట్ ఫైనాన్సింగ్‌లో ఎకనమిక్ వాల్యూ అడిషన్ మీద పరిశోధన పట్టా తీసుకున్నారు..మీ అంత వైవిధ్యం మరొకరిలో చూడం అనిపిస్తుంది.***

రా: మధ్యలో ఎమ్మే ఫిలాసఫీ చేశాను.అది కూడా మీతో పంచుకోవాలి..

***పా: ఇది కూడా వారం రోజుల్లో చదివి పూర్తి చేశారా?***



రా: భలే చెప్పారే.. నిజమే వారం రోజుల్లో చదివి పూర్తి చేశాను.. అప్పటికి ఎం.కాం., ఎమ్.బి.ఏ. పూర్తిచేశాను.

మా ఆవిడ పర్మిషన్ తీసుకున్నాను, సంవత్సరానికి వారం రోజులు మాత్రమే చదువుతానని.. ఫిలాసఫీ ఎందుకంటే.. నాకిష్టమైన సబ్జెక్టు కాబట్టి..

***పా: కష్టమనిపించలేదా?***


రా: ఏది కష్టమో అది చేయటమే నాకిష్టం అని ఇంతకుముందు మీకు చెప్పానుకదా.. ఎమ్.ఏ. ఫిలాసఫీలో ఫస్ట్ క్లాస్ వచ్చింది. అంతేకాదు.. ఫస్ట్ ర్యాంకు కూడా..అలా తక్కువ సమయంలో చదివినా డిగ్రీలు పొందానంటే అది ఆ దైవమిచ్చిన వరంగా భావిస్తాను. అలాగే నేను మూడు పి.హెచ్.డి.లు చేశాను. బయోమెడికల్ ఇంజనీరింగ్ పి.హెచ్.డి. పూర్తి చేయలేకపోయాను. దాని గురించి ఇంతకు ముందే మీకు చెప్పాను .. రెండోది ఎకనమిక్ వాల్యూ అడిషన్, మూడవది డాక్టర్ ఆఫ్ లిటరేచర్ ఇన్ మేనేజ్మెంట్ సైన్స్ (డి.లిట్.). దీన్ని ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ కాంటెంపొరరీ స్టడీస్ అని వాషింగ్టన్ లో చేశాను. త్యాగరాజన్ గారని మద్రాసు లో రైటర్స్ క్లబ్ అధ్యక్షులు.

ఆయన షెవలియర్ (ఫ్రెంచ్ ప్రభుత్వం వారి హైయెస్ట్ సివిలియన్ హానర్) పురస్కారం పొందిన వారు.. ఆయన నన్ను పిలిచి నీ గురించి విన్నాను. ఏదైనా నువ్వు విశ్లేషణ చేసే పద్ధతి బావుంది. నాదగ్గర డి.లిట్ చేస్తావా అన్నారు. ఎగిరి గంతేయ కుండా ఉంటానా!

నాలెడ్జ్ మేనేజ్మెంట్ మీద చేశాను. ఐదువందల పేజీల గ్రంథం అయింది

## 'మిసిమి'లో గొల్లపూడి మారుతీరావు వ్యాసం చదివి...






*ప్ర: రామ్మోహనరావు గారు. మీరు చేసిన వితరణలు అనేకం.. ఇందులో కొన్ని మీరు వివరిస్తే బావుంటుంది. మీరు మిసిమి పత్రికలో గొల్లపూడి మారుతీరావు గారి వ్యాసం చదివి, విశాఖపట్నంలో మానసిక వికలాంగుల కోసం నిర్వహిస్తున్న ఒక సంస్థకు కొంత ఆర్థిక సహాయం చేశారని విన్నాం..అలాంటివే మరికొన్ని మీ ఖాతాలో ఉన్నాయి కదా.. వాటిని వివరిస్తారా?*

రా: తప్పకుండానండీ.. గొల్లపూడి మారుతీరావు గారు మిసిమి లో రాసిన ఒక వ్యాసం నన్ను కదిలించింది.

పేదవారిలో ముఖ్యంగా కూలీనాలీచేసుకుంటూ బతికే కుటుంబాలలో మానసిక వైకల్యంతో బాధపడే పిల్లల కోసం విశాఖపట్నంలో Hidden Sprouts అనే సంస్థ పనిచేస్తోంది. శ్రీనివాసరావు అనే ఆయన తన జీవితాన్ని ఈ పిల్లల కోసం అంకితం చేశారు. ఆ సంస్థ వారు నిర్వహిస్తున్నదే. అలా మానసిక వైకల్యంతో బాధపడే పిల్లలకు భోజనం పెట్టి, చదువు సంధ్యలు నేర్పేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు ఆ వ్యాసంలో చదివాను. ఇలాంటి పిల్లలు ముప్పై, నలభై మంది కోసం ఆయన బస్సు కూడా ఏర్పాటు చేశారని తెలిసింది. ఆ వ్యాసం లో శ్రీనివాసరావు గారి నెంబర్ ఉంటే నేను, మిసిమి సంపాదకులు అశ్వినీ కుమార్ గారి సహాయంతో ఆయనతో మాట్లాడి హైదరాబాద్ రప్పించి రెండు లక్షలు రూపాయలు ధనసహాయం చేశాను. శ్రీనివాసరావు గారిని ఇంటికి తీసుకెళ్ళి బట్టలు పెట్టి పంపించాను. ఆయన ఆ పిల్లలకు భోజనం చేసేందుకు అనువైన సౌకర్యవంతమైన డైనింగ్ హాల్‌ను ఆ డబ్బుతో ఏర్పరిచారు. అది ప్రారంభించేందుకు నన్ను రమ్మన్న సమయంలో అమెరికాకి వెళ్ళాల్సి వచ్చింది. మళ్ళీ బాధ్యత గొల్లపూడి వారే తీసుకున్నారు. ఇప్పటికీ నాతో టచ్‌లో ఉంటారు శ్రీనివాసరావు గారు.

---

నలభై ఎనిమిది రూపాయలకు అరవై భోజనం టిక్కెట్లు కొనుక్కుని కాలం గడిపాం. రూం అద్దె ఇద్దరికీ కలిపి నెలకు పదిహేను రూపాయలు. నల్లపాడు దగ్గర కేంపస్ ఉండేది. బస్సులో వెళుతుండేవాళ్ళం. ఇప్పుడది పెద్ద కేంపస్ అయిపోయింది. రెండేళ్ళ కోర్సు విజయవంతంగా పూర్తి చేశాను. నా ఎమ్మెస్సీ రెండేళ్ల చదువు గుంటూరులో రూంలో ఉంటూ పూర్తి చేయటానికి అక్షరాలా ఆరువేల మూడు వందల యాభై రూపాయలు ఖర్చు అయ్యాయి (నవ్వు).

నాకు యూనివర్శిటీ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత మా నాన్నగారు నన్ను ఆపలేకపోయారు. తర్వాత పి.హెచ్.డి.లో చేరటం ..నా టాపిక్ path breaking concept కావటంతో నాకు CSIR వారి నేషనల్ మెరిట్ ఫెలోషిప్ రావటం జరిగింది. నాలుగేళ్ల పాటు సాగిన పరిశోధన మధ్యలో ఆగిపోవటం జరిగింది. నా గైడ్ నా పరిశోధన ఆపేశారు. అదో పెద్ద కథ.

నా పి.హెచ్.డి.సబ్జెక్ట్ వింటే ఆశ్చర్యపోతారు. మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడతాయని అందరికీ తెలిసినదే కదా. దానికి కారణం కేల్షియం ఆక్సాలేట్స్, కేల్షియం ఫాస్ఫేట్స్.. ఇవి పొరలు పొరలు పొరలుగా ఏర్పడటంతో కిడ్నీ స్టోన్స్ కు కారణమవుతున్నాయి. ఈ పొరలు అతుక్కోవటానికి కారణమయిన పదార్థం ఏమిటి అనేది నా పరిశోధనా అంశం.. నా. డేటా అంతా రెడీ అయింది. పేపర్స్ పబ్లిష్ చేయటానికి ఆయన ఒప్పుకోలేదు. ఇంకో విషయం ఏమిటంటే ఈ రీసెర్చ్‌లో ఆయన ప్రమేయం లేదు. అంతా నేను చేసుకున్నదే.. డేటా సబ్మిట్ చేస్తే దాన్ని లాక్ చేసి తన దగ్గర పెట్టుకున్నారాయన..

అప్పటికే నేను ఇండియన్ బ్యాంక్ వారి ప్రొబేషనరీ ఆఫీసర్ ఎగ్జామినేషన్‌లో సెలెక్ట్ అయ్యాను. సౌతిండియా స్థాయి ఎంపిక చేసినప్పుడు నేను రెండవ ర్యాంకులో ఉన్నాను. ఆ ఇంటర్వ్యూ బోర్డులో పధ్నాలుగు మంది ఉన్నారు. వారికి కూడా ఈ ప్రక్రియ కొత్త..ఆ బోర్డు సెక్రటరీ పేరు అయ్యర్ గారు..వారిని నేనో ప్రశ్న వేశాను. మీరు నన్ను తీసుకుంటామంటున్నారు. నేను సైన్స్ బ్యాక్ గ్రౌండ్ వాడిని. ఏరకంగా ఉపయోగపడతాను అన్నాను.

అప్పుడాయన నవ్వి మమ్మల్ని ఇలా అడిగిన వాడవు నువ్వే అన్నారు. బ్యాంక్ అంటే క్రెడిట్, డెబిట్ లే కాదు. డెవలప్‌మెంట్ కూడా ఉంటుంది. మేనేజీరియల్ స్కిల్స్ కావాలి..అది నీలో చాలా చూశాం అన్నారు. నేను క్యూరియాసిటీతో వెళ్ళాను కానీ..చేరటం నా ఉద్దేశ్యం కాదు. మరోపక్క నా పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్‌కు వాషింగ్టన్ యూనివర్సిటీ @సెయింట్ లూయిస్ నుంచి అవకాశం వచ్చింది. ఇటుచూస్తే మా గైడ్ గారు నా రీసెర్చ్‌కు తాళం వేసేశాడు. అప్పటికి నాకు పెళ్లయింది. ఒక బాబు పుట్టాడు. ఒక అయోమయ స్థితిలో ఏలూరు వచ్చాను.

కొన్ని ఎలా జరుగుతాయో చూడండి.. నేను ఒకరోజు మా ఊరిలో ధాన్యం శాంపిల్స్ తీసి పరీక్ష చేసే ప్రదేశానికి వెళ్ళాను.. ఊరికినే చూద్దామని.. చూస్తుండగానే ఒకాయనొచ్చి పలకరించారు. ఉద్యోగం చేస్తావా అని అడిగారు. భగవంతుడు ఒక తలుపు మూసుకుంటే ఇంకో తలుపు తెరుస్తాడుట మనకోసం. అలా అనిపించింది ఆ క్షణాన.

మీరెవరో నాకు తెలియదు.. నాకెందుకు ఉద్యోగం ఇద్దామనుకుంటున్నారు అన్నాను..

ఆయన నవ్వి నేనెవరో మీకు తెలియదు..

కానీ మీరు నాకు తెలుసు అన్నారు. మీ నాన్నగారు చెప్పారు.. రీసెర్చ్ మధ్యలో వచ్చేశారుట కదా.

ఆయన ఫ్రెండ్ బ్రిజ్ గోపాల్ లునానీ గారని ఏలూరు జూట్ మిల్స్ సి.ఈ.ఓ.గా ఉండేవారు.. ఆయనను పరిచయం చేశారు.

ఏమిటీ ఇన్ని ఫస్ట్ క్లాస్ లా అన్నారు నా సి.వి.చూసి.. వచ్చాయిలెండి అని నవ్వి ఊరుకున్నాను.

అలా మొదటి ఉద్యోగం ఏలూరులో మొదల యింది కృష్ణా జూట్ మిల్స్ లో.. రెండు సంవత్సరాలు పనిచేశాను.. క్వాలిటీ కంట్రోల్ హెడ్ గా తీసుకున్నారు.

ఇక్కడ చేయటానికి పెద్ద ఏమీ లేదు అనగానే మెటీరియల్ కంట్రోల్ డిపార్ట్మెంట్ కు తీసుకున్నారు. అక్కడ ఉన్న సీనియర్ ఒకాయన చిట్టి వలస జూట్ ఫాక్టరీకి వెళ్ళిపోయారు. నన్నూ రమ్మనమని ఆహ్వానం పంపారు.

అది1978-79 ప్రాంతం చిట్టివలస జూట్ మిల్స్ లో ఇరవై ఎనిమిది వేలమంది కార్మికులు పని చేసేవారు. కంట్రోలర్ ఆఫ్ మెటీరియల్స్‌గా పని చేశాను.అక్కడ లక్ష ఐటెమ్స్ ఉండేవి. దాన్ని ఇన్వెంటరీ అంటారు.

వాటిని ట్రాక్ చేయటం, వాటి నాణ్యత చూసుకోవటం నాపని..ఏ వస్తువు లేకపోయినా ఫాక్టరీ ఆగిపోతుంది. అలా అని ఎక్కువగా స్టాక్ ఉంచకూడదు

అప్పుడే electronic data processing (EDP) డిపార్ట్ మెంట్ మొదలయింది. అది నాకిందే ఉండేది. మీరు కంప్యూటర్ నేర్చుకోవచ్చు కదా అని కోరారు..అది నేర్చుకుని ఉంటే జీవితం మరోలా ఉండేదేమో..జీవితంలో శిఖరారోహణ అవకాశాలు వచ్చాయి కానీ ఉపయోగించుకోలేదేమో అనిపిస్తుంది. అప్పటికి జీవితాన్నింకా అర్థం చేసుకోలేదేమో..

ఒకవిధంగా నా కెరీర్ అనేక మలుపులు తిరుగుతూ సాగిందనిపిస్తుంది. చిట్టివలస జూట్ ఫాక్టరీ నుంచి వైజాగ్ లో ఒక మెటలర్జీ యూనిట్ కు వెళ్ళాల్సి వచ్చింది.నాన్-ఫెర్రస్ అల్లాయ్ పరిశ్రమ అది.అక్కడో రెండేళ్ళు చేయగానే మరో కంపెనీకి మారాల్సి వచ్చింది. అది అమెరికన్ కంపెనీ.

అక్కడ కాంబినేషన్ ఆఫ్ మెటల్స్ జాగ్రత్తగా చేయాలి. అవరాలను దృష్టిలో ఉంచుకుని ప్రొడక్షన్ జరుగుతుండేది. పోలాండ్ కొలాబరేషన్‌తో ఉన్న కంపెనీకి మా ప్రొడక్ట్స్ వెళుతుండేవి. ఆ కంపెనీ పెద్దాయన చెప్పినమాటేమిటంటే..వారు పోలాండ్ నుంచి దిగుమతి చేసుకున్న విడిభాగాలు కన్నా మా కంపెనీ ఉత్పత్తులు బావున్నాయి అని ప్రశంసించటం.

అక్కడినుండి మరో ప్రయాణం..ఆ కంపెనీ ఛైర్మన్ కు హైదరాబాద్ లో మరో కంపెనీ ఉంది. అది ప్రభు స్టీల్స్, అక్కడ సి.ఈ.ఓ. గా ఆహ్వానం..అది దక్షిణ భారతదేశంలో అతి పెద్ద స్టీల్ రోలింగ్ కంపెనీ. స్టీల్ రాడ్స్ చేసేవారక్కడ. ఊహించలేనంత



*మదుపల్లి మల్లికార్జునరావు, బ్రిజ్ గోపాల్ లునాని, డాక్టర్ ఏ.జె. ప్రసాద్*

ఉష్ణోగ్రత లో అక్కడ పనిచేయాలి. వర్కర్లంతా యుపి, బీహార్ రాష్ట్రాలకు చెందినవారు. అప్పుడు నెలకు ఎనిమిది వందల టన్నుల స్టీల్ రాడ్ లు ఉత్పత్తి చేసేవారు. దాన్ని వెయ్యి టన్నులకు పెంచాలన్నది ఆయన కోరిక. నేను వర్కర్లకు మొదటిసారిగా cascading bonus system స్కీం అమలు చేయటం ద్వారా ఉత్పత్తిని పదకొండు నెలల్లో రెండు వేల ఏడువందల టన్నులకు పెంచాను. ఆ ఛైర్మన్ నమ్మలేదు. నిజంగా జరిగిందా! పేపర్ మీదే జరిగిందా అని నవ్వుతూ ప్రశ్నించారు.

మీ DC లు చెక్ చేసుకోండి అని చెప్పాక సైలెంట్ అయిపోయారు.. ఇంతకీ వర్కర్స్ వారు పెంచిన ఉత్పత్తి కి అనుగుణంగా బోనస్‌తో పాటు వస్తువులు కానుకగా ఇచ్చేవాళ్ళం. కంచాలు, కేరియర్లు, గిన్నెలు..అలా లిస్ట్ పెరుగుతుండేది. పక్కనే స్టీల్ గిన్నెల ఫాక్టరీ ఉండటం మాకు కలిసొచ్చింది. నాకూ అదే కంచం ఇచ్చేవారు ఇన్సెంటివ్‌గా (నవ్వు).



నేను సిన్సియర్‌గా పనిచేయటం వలన వర్కర్లకు నామీద గౌరవం ఉండేది. వాళ్ళ అసంతృప్తులు కూడా నాకు తెలియచేసేవారు. ఒక జనరల్ మేనేజర్, రాత్రిపూట విశ్రాంతి తీసుకుంటున్నారన్న నెపంతో ఇద్దరిని సస్పెండ్ చేశారు. వర్కర్స్ ఆందోళన చేయ బోతుంటే వారించి, అందరికీ ఆమోదయోగ్య మైన పరిష్కారం సూచించాను.

అక్కడ మూడేళ్ల పాటు పనిచేశాను..

ఆ తర్వాత హైదరాబాద్ లోనే ఒక ఇండో స్వీడిష్ కంపెనీలో పనిచేశాను. ఈసారి పదకొండేళ్లపాటు అక్కడ పనిచేశాను.అక్కడ టెక్నాలజీ ట్రాన్స్ఫర్, టెక్నికల్ టీమ్ డెవలప్ మెంట్ విభాగాల్లో పనిచేశాను..వారు నన్ను వారి ఎక్సిక్యూటివ్ కమిటీలో distinguished member గా ఎన్నుకున్నారు. ఆ కంపెనీ సి.ఎం.డి. డాక్టర్ ఏ.జె. ప్రసాద్ గారు నేను అడిగిన వెంటనే జనరల్ మేనేజర్ హోదాలో జాబ్ ఇచ్చారు. నేను వారికి ఋణపడి వుంటాను.

*ప్ర: ఇంత హెక్టిక్‌గా పనిచేస్తూనే మీ అకడెమిక్ క్వాలిఫికేషన్స్ పెంచుకున్నారు.. అదెలా సాధ్యం?*

జ: ఎమ్మెస్సీ చేసి,పి.హెచ్.డి చేస్తున్న సమయం లో ఏలూరు లో ఒక కుర్రాడు ప్రశ్నించాడు..అన్నీ ఈజీ అని మీరు చెబుతున్నారు కదా..బి.కాం.చేసి చూడండి అని ఛాలెంజ్ లాంటిది చేశాడు. చదువు తాను తప్పకుండా అని మాటిచ్చాను. పెళ్ళయి పోయిందని చెప్పాను కదా. పిల్లలు కూడా పుట్టారు. ఈసందర్భంగా నేను నా భార్యకు ఎంత కృతజ్ఞతలు చెప్పినా తక్కువే.

సరే నేను వైజాగ్ వెళ్లి యూనివర్సిటీ రిజిస్ట్రార్ గారి దగ్గరకు వెళ్ళి నా కోరిక చెప్పాను. మూడేళ్ళ కోర్సు ఒకే సంవత్సరంలో రాయటానికి అనుమతి కోరాను వారిని.

ఆయన కంగారుపడిపోయారు. ఎమ్మెస్సీ చేసి, రీసెర్చ్ చేసిన మీకు ఇదేం పిచ్చి అన్నారు మొదట. కాస్త శాంతించి, రెండేళ్ల పరీక్షలు ఒకేసారి అవకాశం

కల్పిస్తున్నా అన్నారు. అలా ఎక్స్ట్రార్డినరీ పర్మిషన్ ఇచ్చారు రిజిస్ట్రార్. రెగ్యులర్ వాళ్ళతో కలిపి రాశాను. కాలేజీకి వెళ్లి క్లాసులకు హాజరవటం నుంచి మినహాయింపు ఇచ్చారు.

బి.కాం పూర్తయింది. తర్వాత ఎమ్.కాం కూడా అయిపోయింది. ఇది ఏలూరులో ఉన్నప్పటి సంగతి.

ఉద్యోగ రీత్యా హైదరాబాద్ వచ్చినప్పుడు ఎమ్.బి.ఏ. చేద్దామనిపించింది. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ విశ్వనాథం గారని అప్పటి కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ డీన్‌గా ఉండే వారు. IGNOU ఎమ్.బి.ఏ.లో చేరాను. క్లాసులకు ఆయనొస్తుండేవారు. వారితో పరిచయం ఏర్పడింది. నా స్వగతం వారితో చెప్పుకున్నాను. ఇలా బయో మెడికల్ ఇంజనీరింగ్‌లో నా పి.హెచ్.డి.పూర్తి చేయలేకపోయాను అని బాధపడుతుంటే, పోనీ నీకంత ఇంట్రెస్ట్ ఉంటే నేను గైడ్ చేస్తాను..చేద్దువు కానీ అన్నారు. అప్పుడు టాటా కంపెనీ లు టిస్కో (TISCO) అండ్ టెల్కో (TELCO) లు విభిన్నంగా పనిచేస్తూ ఉండేవి. ఒక కంపెనీ మాన్యుఫాక్చరింగ్ చేసింది. మరొకటి అసెంబ్లింగ్ చేసేది.comparitive performance of different units & financial synergy అంశం మీద చేద్దామనుకున్నాను. అదే సమయంలో economic value addition అనే కొత్త అంశం ఆకర్షించసాగింది అందరినీ. దాని గురించి Economic Times లో చక్కటి వ్యాసం వస్తే మా మాస్టారికి చూపించాను. EVA గురించి కొంచెం వివరిస్తాను. మీ సొంత కంపెనీలో మీరు పెట్టిన లక్ష రూపాయల పెట్టుబడికి యాభై వేల రూపాయలు లాభం వచ్చిందనుకుందాం. ఇంట్లోంచి వర్క్ చేశారు. దానికి ఆఫీస్ ఖర్చు వేయలేదు. కుర్చీలు, బెంచీలు ఇంట్లోవే వాడారు. వాటిమీద అయ్యే ఖర్చు లెక్కేయలేదు. మీ కష్టాన్ని లెక్క పెట్టలేదు. అంటే మీ నిజమైన లాభం.. వీటిని కూడా లెక్కించితేనే... Economic Value addition అంటే ఇది. రియలిస్టిక్ ప్రాఫిట్‌ను లెక్కపెట్టడం..

***ప్రా: సి.ఈ.ఓ..స్థాయిలో పనిచేశారు కదా. ఆ ప్రెషర్స్ తట్టుకుంటూ చదవటం ఎలా సాధ్యమయింది మీకు?***

రా: ఒకసారి ఇంటికొస్తే ఆఫీస్ ను మర్చిపోయే వాడిని. మద్రాసులో ఉండగానే నాకు మొదటి పి.హెచ్.డి.వచ్చింది. ఎమ్.బి.ఏ.అయ్యాక మెద్రాస్ కు షిఫ్ట్ అయ్యాను. ఈమధ్యలో ఇంకోటి జరిగింది. నాకు ఐ.ఐ.ఎమ్.లో బోధించాలని కోరిక ఉండేది. ఒక సంవత్సరం బెంగుళూరులో వర్క్ చేశాను..ఒక ప్రైవేట్ బ్యాంక్‌లో పనిచేయటం కోసం వెళ్ళాను..ఆ బ్యాంకు వాళ్ళు కార్పొరేట్ ఫైనాన్స్ విభాగం కోసం నన్ను తీసుకున్నారు. నా లక్ష్యం వేరుబ్యాంకింగ్ అనుభవం ఉండాలి IIM టీచింగ్ కు.. అందుకోసం





ఇంటర్వ్యూ సందర్భంగా రేడియో రాంబాబుతో...

*పా: ఇంటర్వ్యూ చివరికొచ్చేశాం... మిమ్మల్ని మొదటిగా అడిగిన మీ దాతృత్వం దగ్గరకు వస్తాను. మారేడుపల్లిలోని ప్రభుత్వ బాలికల కళాశాల కోసం మీరు దాచుకుని సేవింగ్స్‌లో సింహభాగం ఖర్చుపెట్టేశారు. మిమ్మల్ని చూసి ప్రేరణ పొందినవారెవరైనా మీ దృష్టికి వచ్చారా? మీ దానగుణాన్ని ఇలాగే కొనసాగిస్తారా?*

రా: ఉన్నారండీ..ఒక సంఘటన చెబుతాను. ఈ బాలికల కళాశాల బిల్డింగ్ పూర్తయ్యాక కొత్త బెంచెస్ ఏర్పాటు చేద్దామనుకున్నాను. 250 కావాల్సి ఉంటుంది. ఒక్కొక్కటి ఆరువేలవుతాయి. ఒకరోజు చెన్నై వెళుతున్నాను. ఎయిర్‌పోర్టులో ఉండగా. ఒకాయన తొంభై ఏళ్ళ పెద్దావిడని వీల్ చైర్లో తోసుకుంటూ వచ్చారు. ఆవిడ పేరు పంకజం సాంబమూర్తి.

పక్కపక్కనే ఉన్నాం..హలో అంటూ పలకరించాను.

మీరెక్కడుంటారని అడిగాను..

వెస్ట్ మారేడుపల్లి అన్నారాయన.. అయితే ఇది చూడండి.. నేనే కట్టించానంటూ గర్ల్స్ కాలేజీ బిల్డింగ్ ఫొటో చూపించాను.

ఆయన సంతోషించి మేమేన్నా సాయపడగల మా అని అడిగారు. వాళ్ళమ్మగారు ఒకప్పుడు సాయం చేసినవారే.. కొన్ని పాఠశాలలకు బెంచీలు మా అమ్మ గారు ఇచ్చారు అని చెప్పారాయన. మీకో పది బెంచీలు ఇవ్వొచ్చా అనడిగారు. అలా కాదండీ...రోటరీ వంద బెంచీలు ఇవ్వబోతోంది.. మీరేమన్నా ఓ పాతిక బెంచీలు ఇవ్వగలిగితే ఇవ్వండి అన్నాను.

పోనీ ఒక క్లాస్ రూం కు సరిపడా బెంచీలు ఇవ్వగలిగితే నేను తీసుకుంటాను అన్నాను. అడిగాను కానీ.. వద్దు లెండి.. ఇప్పుడే కలిశారు.. మీకు టాక్స్ వేయటం ఇష్టం లేదు అన్నాను.

భలే వారే అంటూ నా నెంబర్, కాంట్రాక్టర్ నెంబర్ తీసుకున్నారు.

మూడు రోజుల తర్వాత చెన్నై నుంచి తిరిగొచ్చే సరికి కాంట్రాక్టర్ ఫోన్ చేసి ఓ సార్ అడ్వాన్స్ పంపించారని.. దెబ్బై ఐదు వేలు పంపించేశారాయన. మీరన్నారు కదా.. మిమ్మల్ని చూసి ఎవరైనా ప్రభావితులయ్యారా అని.. ఇది గుర్తుకొచ్చింది.

ఆ పెద్దావిడకు మేం కాలేజీలో పుట్టినరోజు వేడుకలు చేశాం. అది చూసిన ఆవిడ కొడుకు వియ్యంకుడు అడిగాడు.. నేనేమైనా చేయగలనా అని.

కాస్త బాత్రూమ్‌లు బాగాలేవు. కొత్తవి కడదాం అనుకుంటున్నాం.. ఒక ఏడులక్షలు అవుతాయంటే ఐదులక్షలు నా తరపునుంచి అన్నారు. ఇది అనౌన్స్ చేయగానే, పంకజమ్మ గారి ఇంకో అబ్బాయి మిగితా రెండు లక్షలు మేమిస్తామని వారు ముందు కొచ్చారు.

ఇక్కడ ఇంకో ముగ్గురు వ్యక్తుల గురించి కూడా తప్పక ప్రస్తావించాలి,

మా ఆత్మీయులు కుటుంబ మిత్రులు

శ్రీ ఆర్.ఎస్. ప్రసాదరావు గారిని మా కాలేజీ నిర్మాణం ఫైనల్ స్టేజెస్ లో ఉండగా చూపిద్దామని తీసుకువెళ్లాను, వారు నేను చేస్తున్న పనికి ముగ్ధులయ్యి, మీ కాలేజీ ఇంత పెద్ద పరిమాణం లో ఉంటుంది అని ఊహించలేదు, అద్భుతంగా తయారవుతావుంది, నేను కూడా మీ ఈ అద్భుత వితరణకి తోడుగా ఏదైనా చెయ్యాలి అని నా మనస్సుకి తోచింది.



## ప్యాలెస్ లాంటి భవనం



*వెస్ట్ మారేడ్‌పల్లి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా 2018 జూన్ 30 న జాయిన్ అయ్యాను. అప్పుడు ఈ కళాశాల భవన పరిస్థితి చాలా ఘోరంగా ఉండేది. సీలింగ్ పెచ్చులు ఊడి కిందపడుతుండేవి. పిల్లలమీద ఎక్కడ పడతాయో అని భయం వేసేది. కళాశాల షిఫ్ట్ సిస్టంలో కూడా, ఆల్టర్నేట్ డే క్లాస్సెస్ జరిగేవి. చాలా ఇబ్బందికరంగా ఉండేది. ఆ తరువాత దేముడిలాగా రామ్మోహన్ గారు కళాశాలకి కొత్తభావనం నిర్మిస్తానని ముందుకు రావడం నిజంగా అదృష్టం. సార్ అతిత్వరగా పది నెలలో భవన నిర్మాణం పూర్తిచేసి ఇచ్చారు. ఇప్పుడు స్టూడెంట్స్ స్ట్రెంత్ పెరిగినా కూడా కాలేజీ ఫుల్ డే నడుస్తోంది. దానివల్ల కాలేజీ రిజల్టు కూడా పెరిగింది.*

*ఎంపీసీ లో ఒక స్టూడెంట్ కి 466/470, సీఈసీ లో 495/500 మార్కులు రావడమనేది చాలా సంతోషకరం. ఇది అంతా రామ్మోహన్ సార్ చలవే. భవన నిర్మాణమే కాక కళాశాలకి సార్ చాలా సహాయం చేశారు. కళాశాల భవనం ఎవరు చూసినా కూడా ప్యాలెస్ లాగా ఉందని మెచ్చుకుంటున్నారు. ఎక్కడ ఇటువంటి కాలేజీ భవనం ఉండదని పొగుడుతున్నారు. ఇంత మంచి పనిచేసిన డాక్టర్ మునగా రామ్మోహన్ గారికి ఎంత కృతజ్ఞతలు చెప్పినా కూడా తక్కువే. వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు.*

***– జి.శ్రీదేవి, ఎక్స్ ప్రిన్సిపాల్***



రెండువేల చిరునవ్వుల మనుమరాళ్ళతో...

**పా: కవిత్వం అంటే ఆసక్తి ఎప్పుడు మొదలైంది.**

రా: నా కవిత్వంలో ఎక్కువగా అన్నీ ఉండి ఏమీచేయక నిరర్ధకంగా మారిన మనిషి గురించే ఎక్కువగా రాశాను.

లోభి తాళ్ళు వేసుకుని తిరుగుతున్న అస్థిపంజరాలీ మనుషులు అని ఒకచోట ఆక్షేపించాను..“వేదన, గమ్యం, నువ్వు చెప్తే వినలేదు..”

ఇవన్నీ కొన్ని కవితా శీర్షికలు..

**పా: మీరు పొందిన విశేష గుర్తింపులు చెప్పండి**

రా: చెప్పాను కదా. మద్రాసు IFMR లో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశానని. ఆరేళ్ళపాటు పనిచేస్తే..ఆరేళ్ళూ నన్ను బెస్ట్ విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఎన్నుకున్నారు. స్టూడెంట్స్ దీన్ని ఎన్నుకుంటారు. ఆ డైరెక్టర్ ఒకసారి అడిగారు.. మీరేమీ IIT, IIM వారు కాదు.. అయినా మావాళ్ళు మీకే ఓటేస్తున్నారే..

అప్పుడు నేను చెప్పాను..కేవలం పుస్తకాల్లో ఉన్నదే నేను చెప్పనండీ.. ముప్పై ఏళ్ల ఇండస్ట్రీ అనుభవాలు చెబుతాను. నిద్రాణంలో ఉన్న వారి ఆకాంక్షలను తట్టిలేపుతాను అని. పదివేలతో మొదలై పదివేల కోట్లు చేరుకున్న కంపెనీ ఎదుగుదలకు కారణాలు ... ఇలాంటి ఉదాహరణలు చెబుతాను. ఆ ప్రాక్టికల్ లెసన్స్ వారితో షేర్ చేసుకోవటం అందరూ చేయరు కదా అన్నాను.

**పా: మీకు జరిగిన సన్మానాల్లో మనం సంస్థ కదా**



రా: అవునండీ.. అమెరికా దేశానికి చెందిన “మనం” సంస్థ మరియు “నటరాజ్ అకాడమీ” అనే మరో సంస్థ సంయుక్తంగా నన్ను సన్మానించాయి ఆ రోజున. రవీంద్రభారతిలో రోజంతా జరిగిందా కార్యక్రమం. నన్ను వాళ్ళు ఎలా ఎంపిక చేశారో నాకు తెలియదు..వారెవ్వరో నాకు తెలీదు. ఒక విచిత్రమైన స్థితి అనుకోండి. నాకో స్వర్ణ కంకణం తొడిగి నన్ను శ్లాఘించారు..మేముండే గేటెడ్ కమ్యూనిటీలో రెండువేల మందుంటారు. వారు కూడా నన్ను సన్మానించారు. వాళ్ళంతట వాళ్ళే చేశారు. అలాగే వాసవీ ఫౌండేషన్ ఫర్ ఎంపవర్మెంట్ (Vasavi Foundation for Empowerment) సంస్థ కూడా చాలా పెద్దది. వారు కూడా నన్ను సన్మానించారు.

నేను పిసినారోళ్లే అని రాసిన ఒక కథకే మనకథలు అనే సంస్థ వారు ప్రత్యేకమైన జ్యూరీ అవార్డు ఇచ్చి గౌరవించారు రవీంద్ర భారతిలో..





శ్రీమతి పంకజం సాంబమూర్తి జన్మదినోత్సవ వేడుకలు

ఇంకా ఆ కోర్సు అనేక అంశాల విశ్లేషణ చేస్తుంది అందులో వర్ణ వ్యవస్థ నుంచి బాబ్రీ మసీదు కూల్చివేత వరకు అన్ని అంశాలపై చర్చ ఉంటుంది.

నా సమాధానాలలో కోర్సు లోని కొన్ని అంశాలపై విమర్శ కూడా చేశాను. అక్కడి ప్రొఫెసర్స్ వాటిపై చర్చ చేసి ఈ సమాధానాలు కూడా సిలబస్‌లో పొందుపరిస్తే బావుంటుందనుకున్నారుట..

***పా: మీరు హార్వర్డ్ విశ్వవిద్యాలయం వెళ్ళారా?***

రా: రమ్మన్నారు కానీ వీలుపడలేదు. ఐదు మతాలపై కోర్సు లు పూర్తి చేసి ఉంటే వెళ్ళేవాడిని. ఎవరికైనా ఆసక్తి ఉంటే edx.org అని సెర్చ్ చేసి చూస్తే అనేక కోర్సులు చూడొచ్చు. ఎవరికి ఇష్టమైన కోర్సు వారు చేసుకోవచ్చు. అందులో ఒక్క హార్వర్డ్ మాత్రమే కాదు.. అనేక యూనివర్సిటీల కోర్సులు ఉంటాయి. మన ఐఐటీ బొంబే కూడా కనిపిస్తుంది.

***పా: మీరు చాలా ఆధ్యాత్మిక రచనలు చేశారు. ముఖ్యంగా ఆంధ్రజ్యోతిలో పరంజ్యోతి కాలమ్ లో చిన్న చిన్న కథలతో జీవిత సత్యాలు చెప్పారు.ఈ ధోరణి మీ కవిత్వంలో కనిపిస్తుంది.. సాహిత్యానికి సంబంధించిన ట్రిగ్గర్ పాయింట్ ఏమిటంటే ఏం చెబుతారు?***

రా: ట్రిగ్గర్ పాయింట్ అంటే ఒకటి గుర్తు కొస్తుంది. ఒకరోజు తెల్లవారు జామున నారాయణ సూక్తం నోటికొచ్చేసింది. అది నారాయణ సూక్తం అని నాకు తెలియదు. వరి మొలక యొక్క చివరన భగవంతుడు ఉంటాడనే భావనని నారాయణ సూక్తం చెబుతుంది. దాని అనువాదంగా టూకీగా మీకు చెప్పాను. మూలం నా నాలుకపై నాట్యమాడుతోంది. భారతిభారతి అని మాకో గ్రూప్ ఉంది. అందులో నిష్ణాతులున్నారు. వారితో నా అనుభవం, అనుభూతి పంచుకున్నాను.ఇది నారాయణ సూక్తం కదయ్యా అన్నారు. తీరా చూస్తే ఆ పుస్తకం నా దగ్గర ఉంది..

2010లో నా స్పిరుచ్యువల్ జర్నీ మొదలయింది.. అదికూడా సద్గురు జగ్గీ వాసుదేవ దగ్గర.. వారితో కలిసి మానససరోవరం, కైలాసయాత్ర చేయటం.. అమెరికా వెళ్ళినప్పుడు వారిదొక పుస్తకం నాకెంతో ఉపయోగపడింది..ఆ పుస్తకాన్ని నేను తెలుగులోకి అనువాదం చేయటం ఇవన్నీ అనుకోకుండా జరిగిపోయాయి. అనువాదం చేయటం ఆ భగవంతుని సంకల్పంగా భావిస్తాను. ఇషా ఫౌండేషన్ వారు ఇరవై ఏళ్ళుగా Mystic's Musings పుస్తకం తెలుగులో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారుట.. చూడండి..ఆ అవకాశం నన్ను వెతుక్కుంటూ వచ్చింది..



*మునగా రామమోహన రావు తల్లిదండ్రులు సుబ్బారత్నమ్మ, వెంకట సుబ్బయ్య*

నాకు ఇద్దరు సహాయపడ్డారు. వారిని గుర్తు చేసుకోవాలి.. ఒకరు డా. శర్మ గారు. విజయవాడలో ఉంటారు. వారు అరవిందుల పూర్ణయోగం గురించి 'నది' పత్రికలో రాస్తున్నారు..అందులో నాకు అవసరమైన సమాచారం ఉంది. ఆయనెప్పుడో 2006లో రాస్తే, నాకు 2011లో దొరకటమేమిటి! అంతా దైవలీల..ఆ వ్యాసం చదవగానే వారికి ఫోన్ చేశాను.. రాత్రి పది గంటలకు..ఆయన హార్ట్ స్పెషలిస్ట్.. డెబ్బై ఐదేళ్ళు ఉంటాయి. మాట్లాడారు. నా అవసరం ప్రస్తావించాను. అమ్మవారి కృప నాయనా.. ఇప్పుడే పూజ ముగించుకుని వచ్చాను.. మీ ఫోన్ వచ్చింది.. అమ్మ ఆదేశం.. తప్పకుండా చేస్తాను అన్నారు.





నాన్నగారిది ఏలూరులో చిన్న వ్యాపారం. దాంతోటే ఆయన మమ్మల్ని పెంచడానికి చాలా కష్టపడ్డారు. మేం నలుగురం. అక్కా, నేను, తమ్ముడు, చెల్లీ. చదువు వరకు ఇబ్బంది లేకుండా సాగింది.



అమెరికా దేశానికి చెందిన "మనం" సంస్థ మరియు "నటరాజ్ అకాడమీ" అనే మరో సంస్థ సంయుక్తంగా డా. మునగా రామ మోహనరావు దంపతులను సన్మానించాయి. మునగా వారు చేస్తున్న విభిన్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ సభలో స్వర్ణ కంకణం తొడిగి శ్లాఘించారు..

అయిన పేరు కదా. ఆ యూనివర్సిటీ గురించి సెర్చ్ చేస్తుంటే వరల్డ్ రెలిజియన్స్ మీద ఉన్న కోర్సు నన్నాకర్షించింది.

మొత్తం ఐదు మతాలపై ఆ కోర్సు లున్నాయి.. నేను హిందూయిజం మీద చేశాను. బుద్ధిజం మీద కూడా మొదలెట్టాను.. పూర్తి చేయలేదు. మూడు నుంచి ఆరు నెలల వ్యవధిలో పూర్తి చేయాలి. నాలుగునెలల్లో పూర్తి చేశాను. నా అదృష్టం కొద్దీ అక్కడ కూడా టాప్ ర్యాంకు పొందాను.

ఆ ఐదు కోర్సులు చేసినవారిని గొప్పగా సన్మానిస్తారు వాళ్ళు. బంగారు పతాకం, సైటేషన్ తో సన్మానిస్తారు.

***పా: ఈ కోర్సు చేసి కొత్తగా నేర్చుకున్నది ఏమిటి మీరు..***


రా: చాలా మంది అడుగుతుంటారు హిందూయిజం గురించి వాళ్ళకేం తెలుసని..

నేనేమంటానంటే హిందూయిజం గురించి మనకేం తెలుసు అని.

హార్వర్డ్ యూనివర్శిటీ వారు నాసదీయ సూక్తం నుంచి హిందూ మతము అధ్యయనం ప్రారంభిస్తారు.

నాసదీయ సూక్తం ప్రస్తావన వేదాల్లో ఉం టుంది.. ఏం చెబుతుంది ఈ నాసదీయ సూక్తం అంటే భగవంతుడు అనేవాడు ఎక్కడుంటాడో తెలియదు ఎలా ఉంటాడో తెలియదు కదా అన్న విశ్లేషణతో మొదలవుతుంది.

ఇది నాసదీయ సూక్తం గురించి అనుకోండి.



కైలాస పర్వతం చెంతన...



కాలేజీ భవంతిలో బంధువులందరితో...



డా॥ మునగా రామమోహనరావు విజయాలకు మూలం వారి అందమైన కుటుంబం

సంబంధాలు కూడా వస్తాయి. అలా ఒక ఆడపిల్లకు కన్యాదానం చేద్దామని నా శ్రీమతి అనుకున్నది. అందుకోసం వైదేహి ఆశ్రమం వారిని సంప్రదించాము. వారు కూడా ఒప్పుకున్నారు.. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు వారు చేస్తారు. ఖర్చు మాత్రం మనం పెట్టుకోవాలి అంతే.. దీని కోసం పేరు ముందర రిజిస్టర్ చేసుకోవాలి..ఒక సంవత్సరన్నర కాలం గడిచాక మాకు అవకాశం లభించింది. మేము కన్యాదానం చేసిన అమ్మాయి పేరు శివ పార్వతి.

ఆ పిల్లకు పట్టుచీరలు, తాళిబొట్టు, మెట్టెలు మేం ఇచ్చాం.ఇది కాకుండా ఇంటికి అవసరమైన గృహోపకరణాలు ఇచ్చాం. పదేళ్ళ సరిపడా సారె ఇస్తారు ఆడపిల్లకు. అదంతా ఆశ్రమం వారిచ్చారు. చుట్టుపక్కల ఉండే వాళ్ళంతా పెళ్ళికి వచ్చారు. వధ్నాలుగువందల మంది హాజరయ్యారు. అక్కడుండే ముస్లిం కుటుంబాలవారు కూడా హాజరయ్యారు. చాలా మంచి పిల్లలు వీరని వారికి అభిమానం. గిఫ్టులు కూడా ఇచ్చారు. పెళ్ళిచేయటంతో మా బాధ్యత అయిపోయిందనుకోలేదు మేం.

తర్వాత సీమంతం చేశాం. పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆ చిన్నపిల్ల పేరు గీతూ.. చాలా హుషారుగా ఉంటుంది. ఆ పాపాయికి బారసాల చేశాం. బంగారు గొలుసు చేయించాం. మా పిల్లలకు కూడా పాపాయంటే ఇష్టం.. అనేక గిఫ్టులు ఇస్తుంటారు.

ఈమధ్య ఒక మంచి పనిచేశాం. అదేమిటంటే పాపాయి పేరుతో రెండువందల యాభై గజాల స్థలం కొనగలిగాం. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో.. రీజనల్ రింగ్ రోడ్డు పక్కనే ఉంటుంది..

నే చెప్పేదేమిటంటే పెళ్ళి చేశాం.. అయిపోయింది అనుకోకుండా మా సొంత కూతురు లానే చూసుకుంటున్నాం.

ఇది కాకుండా ఏలూరులో వృద్ధాశ్రమంలో మాఅమ్మ, నాన్నగారు తిథులకు అన్నదానం చేయిస్తుంటాం.

హరేరామ హరేకృష్ణ ట్రస్ట్ వారికి ఎనిమిది లక్షల రూపాయలు డొనేషన్ ఇచ్చాం. బసవతారకం కేన్సర్ హాస్పిటల్‌లో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారితో



వచ్చే అటెండెంట్స్ ఉంటారు. వారంతా చాలా పేదవారు. వారికి నిరంతరం అన్నదానం జరుగుతుంటుంది. మేమిచ్చిన డొనేషన్ ఆ అన్నదానానికి వినియోగిస్తుంటారు..ప్రతి సంవత్సరం మా తరఫున రెండు వేలమందికి అన్నదానం చేస్తారు.

నా ఉద్దేశ్యంలో సాటి మనిషికి సాయపడటం అనేది మనిషిగా మనందరి కర్తవ్యం. మానవసేవే మాధవసేవ అని దృఢంగా నమ్ముతాను నేను..ఎంత చేయగలిగితే అంత సహాయం చేయాలని అనుకుంటాను.

***ప్ర: మళ్ళీ హార్వర్డ్ యూనివర్సిటీ లో హిందూ ఫిలాసఫీ మీద కోర్సు చేయాలని ఎందుకు అనిపించింది?***

రా: హార్వర్డ్ యూనివర్శిటీలో చదవాలని నా చిరకాల కోరిక.

మీకు ఇంతకుముందు చెప్పాను.

బయో మెడికల్ ఇంజనీరింగ్‌పై పరిశోధన చేస్తున్నప్పుడు, పోస్ట్ డాక్టోరల్ పరిశోధన కోసం

వాషింగ్టన్ యూనివర్సిటీ @సెయింట్ లూయిస్ వారి నుంచి ఆహ్వానం వచ్చింది. కానీ దురదృష్టవశాత్తు నా పిహెచ్‌డి పూర్తి చేయలేక పోయాను. అందువలన నాకా బాధ ఉండిపోయింది, ఒక పెద్ద యూనివర్సిటీ కి వెళ్ళలేక పోయానని.

హార్వర్డ్ యూనివర్శిటీ మనందరికీ పరిచయం



పాత కాలేజీ భవనం



కొత్త కళాశాల స్వరూపం

*మీ ఫిలాంత్రఫీ (philanthropy) కార్యక్రమాలు ఎలా కొనసాగిస్తున్నారు?*

రా: 2015 నుంచి నేను పూర్తి స్థాయిలో పనిచేయటం లేదిక..నా మద్రాసు ఇల్లు అమ్మేసి వచ్చిన దాంట్లో పిల్లలకు ఇవ్వాల్సింది ఇచ్చి హైదరాబాద్ వచ్చేశాం..నాకు మొదటి నుంచి ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే సాయపడటం అలవాటు అని చెప్పాను కదా..

ఏలూరులో ఆమధ్య మా బంధువు ఒకరు కళా వేదిక కడుతున్నాం..ఓ యాభై వేలు ఇవ్వగలవా అని అడిగారు.

అలాకాదు.. మొత్తం ఎంతవుతుందో చెప్పండి అని ఆ మొత్తం సాయం చేశాను..ఆ నిర్మాణానికి అయిన మొత్తం ఖర్చు సుమారు పదిహేను లక్షలు. దాదాపు ముప్పై ఏళ్ల క్రితం ఎక్కడయితే నన్ను ఎవరో వచ్చి ఉద్యోగం చేస్తావా అని అడిగిన ప్రదేశం అది.. ఇప్పుడు అక్కడ కల్యాణ మండపం ఏర్పడింది.

ఏలూరులో ఒక పాత వెంకటేశ్వర స్వామి గుడి ఉంది. అందులో నార్త్ఈస్ట్ కార్నర్ ఖాళీగా ఉంది..

మా అమ్మ గారు శివైక్యం చెందినప్పుడు, ఆవిడకు చాలా ఇష్టమైన మా ఇంటి వెనక ఉన్న ఆ ఆలయంలో పెద్ద హాలు కట్టించాను., ఆవిడ సంస్మరణార్థం..

స్వామి ఆలయంలో మూడు పోర్షన్లు ఉంటాయి. మేము ఒక పోర్షన్ కట్టించాము. ఇప్పుడు దాంట్లో ప్రవచనాలు జరుగుతుంటాయి.

అలాగే మద్రాసులో ఇంజనీరింగ్ పిల్లలు చాలా మందికి ఆర్థిక సాయం చేశాను..


కొంతమంది మన సాయాన్ని గుర్తుంచు కుంటారు

కొంతమంది ఆ సాయం చేసినట్లే గుర్తించరు.

అన్నీ జీవితంలో భాగమే అని నవ్వుకుంటూ సాగిపోతాను..

*ప్రా: ఒకమ్మాయికి మీరు కన్యాదానం చేశారని విన్నాం. దాని నేపథ్యాన్ని చెప్పండి..*

రా: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వారు ముప్పై ఏళ్ల కిందట సరూర్‌నగర్‌లో వైదేహి ఆశ్రమం పేరిట అనాథ బాలికల కోసం నిర్మించారు. అక్కడ ఆడపిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తారు. అక్కడ చక్కని క్రమశిక్షణ ఉంటుంది. వారిని ఇంజనీరింగ్, ఎమ్.బి.ఏ. వంటి ఉన్నత చదువులు కూడా చదివిస్తారు. మా ఇంట్లో ఎవరి పుట్టినరోజు అయినా ఒక అనాథ శరణాలయంలో ఆరోజు భోజనం ఖర్చులు మావే అనే నియమం పెట్టుకున్నాం. అలా ఒకసారి వైదేహి ఆశ్రమం కు వెళ్ళి భోజనం స్పాన్సర్ చేద్దామనుకున్నప్పుడు, ఆ పిల్లల భవిష్యత్తు గురించి వాకబు చేశాం. అయితే ఆ పిల్లలందరూ మంచి చదువులు చదవటమే కాదు, మంచి క్రమశిక్షణ కలిగి ఉంటారని తెలిసింది. వారికి మంచి





ఒకనాటి పాత భవంతిలోని తరగతి గది.. ఇప్పటి కొత్త భవనంలోని తరగతి గది...







ఆ బ్యాంకు లో చేరాను కానీ నేననుకున్నట్టుగా అక్కడ జరగలేదు. కొంత అసంతృప్తిగా ఉన్న సమయంలో మద్రాసు లోని మరో కంపెనీ నా సేవల కోసం నన్ను వెతుక్కుంటూ వచ్చింది. అది గుప్తా గ్రూప్ ఆఫ్ కంపెనీస్. 95జనవరి నుంచి 2008వరకూ అక్కడే ఉన్నాను. మీరు గమనించారో లేదో .. నేను పనిచేసిన కంపెనీలన్నీ ఒకదానికొకటి పొంతన లేనివే.. నాలో ఏం గమనించారో కానీ, నన్ను లీడర్ షిప్ పొజిషన్ లో కూచోపెట్టేవారు. ఇక్కడ ఒక కంపెనీ ఐ.సి.యు.లో ఉంది. నూట యాభై మంది ఉండాల్సిన చోట ఆరొందల మందు న్నారు.. వారినందరినీ తగ్గించుకుంటూ వచ్చాను. ఆ కంపెనీ ఉత్పత్తులు ఎగుమతి చేసేవారు... నేను వెళ్ళేనాటికి నెలకొక కంటెయినర్ వారి ఉత్పత్తి సామర్థ్యం.. నెమ్మదిగా ప్రొడక్షన్ పెంచుకుంటూ వచ్చాం. మనం తయారు చేసి అమ్మితేనే జీతాలు అని వారికి అర్థమయ్యేలా చెప్పాను. నాతో సహా అందరికీ ఇది వర్తిస్తుంది అని కూడా చెప్పాను (no export..no salary). ఆ మాట బాగా పని చేసింది.

2005లో బెస్ట్ కంపెనీ అవార్డు అందుకుందా కంపెనీ. ఇంతకన్నా ఇంకేం కావాలి.. ఆ కంపెనీ swabs india కి బెస్ట్ ఎక్స్పోర్టింగ్ అవార్డు వచ్చింది. మా చైర్మన్ కు ఎయిర్పోర్ట్ సమీపంలో పెద్ద స్థలం ఖాళీగా ఉంది. అందులో ఇండియన్ మార్కెట్ కోసం swabs కంపెనీ పెట్టించాను.. అప్పటికే చైనా ప్రొడక్ట్ మనదేశంలో ఉంది. దానికన్నా మంచి క్వాలిటీ ప్రొడక్ట్ తయారుచేసేవాళ్ళం మేం..

ఈరోజు ఇలా నేను పనిచేసిన కంపెనీల గురించి, అవి సాధించిన విజయాల గురించి చెబుతున్నానంటే అవన్నీ నిస్వార్థంగా, స్వామి ధర్మంగా చేశానని నేను భావిస్తాను. నా సమర్థతను నిరూపించుకునేందుకు అనేకమంది అవకాశాలిచ్చా రు. వారికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. 2005-06లో అవార్డు వచ్చినప్పుడు వారికి తెలియ చేశాను.. స్వచ్ఛందంగా పదవీ విరమణ తీసుకుంటున్నానని ..మా చైర్మన్ ఒప్పుకోలేదు.

వారెంతో బతిమాలారు. అతికష్టమ్మీద మరో సంవత్సరం పనిచేశాను.

మద్రాసులో నేనో ఇల్లు కొనుక్కోగలిగాను.. అందరికీ మంచి చేసినందుకు, నాకు జరిగిన మంచి గా దాన్ని భావిస్తాను. అందుకు నేను పనిచేసిన కంపెనీ నాకు సాయం చేసింది. ఇంకో మేలు ఏమిటంటే డా.పప్పు వేణుగోపాలరావు, సి.కె. రంగనాథన్ (కెవిన్ కేర్), భారతరత్న డా.స్వామినాథన్ వంటి ప్రముఖులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఇవి నేను మద్రాసులో ఉండటం వలన ఇది సాధ్యమయింది..

***పా: 2008లో మీరు రిటైర్ అయ్యారు కదా.. ఆ తర్వాత ఏంచేశారు?***

రా: నేను రిటైర్ అవకముందే రిటైర్ అయ్యాక ఏం చేయాలో ఆలోచించాను. NRI లకు ఇక్కడ ప్రాపర్టీ కొన్నప్పుడు భయముంటుంది.. దాన్ని సేఫ్ గా కాపాడుకోవటం ఎలా అని.అలాంటివారికోసం ఎస్సెట్ మేనేజ్మెంట్ కంపెనీ ఒకటి మొదలు పెట్టాను. కొంతమేరకు నడిచింది. 2013వరకూ కంపెనీ నడిచింది.. 2014లో హైదరాబాద్ వచ్చేశాం. అదో కథ..అయితే దానికో prelude చెప్పాలి.నాకు మొదటినుంచీ టీచింగ్ ఇష్టం.. ఇక్కడ ఎమ్.బి.ఏ. విద్యార్థులకు క్లాసులు తీసుకున్నాను. మద్రాసులో ఉన్నప్పుడు IFMR (Institute of Financial Management & Research,a premier Financial Management & Research institute at par with Premier Management School s)లో ఆరేళ్ళపాటు విజిటింగ్ ప్రొఫెసర్ గా ఉండేవాడిని. అక్కడ ఎవరైనా సొంతంగా కంపెనీ పెట్టుకోవాలని బోధించేవాడిని.. అలాంటిది ఒకరోజు మా రెండో అబ్బాయి కిరణ్ తను సోలార్ పవర్ కు సంబంధించిన ఇండస్ట్రీ పెట్టాలనుకున్నానని నాకో సర్ప్రైజ్ న్యూస్ చెప్పాడు. అప్పటికే ఉద్యోగంలో సెటిల్ అయి ఉన్నాడు.

మంచి పొజిషన్లో ఉన్నాడు.

సంసారం ఏర్పడింది. నేను నెగెటివ్‌గా మాట్లాడ లేదు కానీ

కొన్ని ప్రశ్నలు వేశాను.

నీ కస్టమర్స్ ఎవరు?

నీకు ఈ సబ్జెక్టు ఎంతవరకు తెలుసు?

వాళ్ళెందుకు నీకు ఆర్డర్ ఇవ్వాలి?

ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే కొన్నాళ్ళు ఆ రంగంలో పనిచేస్తే మంచిదని సూచించాను.. అప్పుడే సోలార్ పవర్ ఇండస్ట్రీకి రెక్కలొస్తున్నాయి.

రెండేళ్ల పాటు ఒక కంపెనీలో పనిచేశాడు. వైస్ ప్రెసిడెంట్ అయాడు.

ఒక ఫైన్ మార్నింగ్.. డాడీ నేను రెడీ అన్నాడు.

నిజంగానే అన్నీ తెలుసుకుని సిద్ధమయ్యాడు అనిపించింది..

నేను చేయదగిన సహాయం చేశాను.

ఇద్దరం మ్యూచ్యువల్ అగ్రిమెంట్‌కి వచ్చాం

తన పనితీరులో నేను జోక్యం చేసుకోకూడదు

తన కష్టాలు నాకు చెప్పకూడదు..

నెమ్మదిగా తను ఆరంగంలో ఇప్పుడు బానే సెటిల్ అయ్యాడు.. నాకు అంతకన్నా ఏం కావాలి!

***పా: మీరు పూర్తి విశ్రాంతి జీవితంలో ఉంటూ***

# అంతర్జాతీయ జానపద
# విజ్ఞాన దినోత్సవ శుభాకాంక్షలు







మన జన జీవన సంస్కృతికి
ప్రతిబింబాలైన జానపద కళలను పరిరక్షించుకోవాల్సిన
బాధ్యత ఎంతైనా ఉంది




## కుసుమ జయభేరి

తెలుగు సాహిత్య సాంస్కృతిక e - మాస పత్రిక



Ph: +91 99892 41319 | Email: kusumajayabheri@gmail.com

www.kusumajayabheri.org